విలేకరులు కావలెను
మెదక్ టుడే తెలుగు దినపత్రిక,జ్వాల తెలుగు న్యూస్ చానల్‌లో పనిచేయుటకు,తెలంగాణ, ఏపీలో నియోజకవర్గ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను
వివరాలకు సంప్రదించండి
సి.హెచ్ శివ కుమార్
9494117870,
9553335493

RNI NO,TELTEL/2023/88524

# మెదక్ టుడే

తెలుగు దినపత్రిక MEDAK TODAY

10 నవంబరు 2024 మెదక్ పేజీలు :4 వెల రూ.:2 ఎడిటర్: సిహెచ్. శివకుమార్ సంపుటి 02 సంచిక 35




తీసుకున్న డబ్బులను వ్యాపారంలో పెట్టి సక్సెస్ అయితే అప్పు చేసిన డబ్బులతో బాగా సంపాదించి చేసిన అప్పులు తీర్చే స్తున్నారు. కానీ, విధి ఎదురు తిరిగి వ్యాపారాల్లో నష్టపోతే అప్పులు తీర్చే మార్గం లేక, వడ్డీ వ్యాపారుల వేధింపులు తట్టుకోలేక, సమాజంలో తమకున్న పరువు బజారుపాలవుతుందనే ఆవేదనతో అర్ధంతరంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారుపట్టణాలు, గ్రామాలనే తేడా లేకుండా వడ్డీ వ్యాపారులు రెచ్చి పోతున్నారు. ఫైనాన్స్ వ్యాపారులు నూటికి రూ. 5 నుంచి రూ. 15 ల వరకు వడ్డీతో అప్పులు ఇస్తున్నారు. మరి కొందరు బాధితుల అవసరాన్ని ఆసరాగా తీసుకుని రూ. 20 ల వరకు వడ్డీ ఒప్పందంతో అప్పులిస్తున్నారు. అవసరానికి మరో మాట మాట్లాడకుండా అప్పులు తీసుకుంటున్నారు. ఇబ్బందుల్లో పడుతున్నారు.

## వైట్ కాలర్ ప్రొఫెషన్‌గా బ్లాక్ మనీతో ఫైనాన్స్ బిజినెస్

**రూ.100 కు 15 రూపాయిలు చేరిన వడ్డీ**

**పీల్చి పిప్పి చేస్తున్న వడ్డీ వ్యాపారులు**

**వడ్డీలు చెల్లించకపోతే భార్య, కూతుళ్లను వివస్త్రలను చేస్తామంటూ బెదిరింపులు**

**వేధింపులు భరించలేక బలవర్మణాలు**

నిజామాబాద్, నవంబర్ 9, వడ్డీ జలగల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది.ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని, వడ్డీలపై వడ్డీలు వసూలు చేస్తూ వ్యాపారులు దోపిడీ చేస్తున్నారు. ప్రైవేటు, వడ్డీ వ్యాపారుల చేతికి చిక్కి పేద లతోపాటు సామాన్యులు, చిరుద్యోగులు అల్లాడిపోతున్నారు. వడ్డీలు కట్టలేక విలవిల్లాడుతున్నారు. వ్యాపారుల వద్ద చేసిన అప్పులు సకాలంలో చెల్లించకున్నా, ప్రతినెలా చెల్లించాల్సిన వడ్డీ

మిగతా 2లో

దేశంలో బీజేపీ ఉన్నంత వరకు

## మతపరమైన రిజర్వేషన్లు ఉండవు

'రాహుల్ రాజ్యాంగాన్ని అపహాస్యం చేశారు'

ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు తగ్గించి ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వాలనుకుంటున్న కాంగ్రెస్

కేంద్రమంత్రి అమిత్ షా



2

## 'దేశంలో సిద్ధాంతాల మధ్య యుద్ధం'

రాజ్యాంగాన్ని నాశనం చేయాలనుకుంటున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్

'రిజర్వేషన్లపై 50శాతం పరిమితిని ఎత్తివేస్తాం'

ఇండియా కూటమిని ఆశీర్వదించండి

కాంగ్రెస్ కీలక నేత రాహుల్ గాంధీ

దేశంలో సిద్ధాంతాల మధ్య యుద్ధం జరుగుతోంది. ఒకవైపు ఇండియా కూటమి, మరోవైపు బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఉన్నాయి. బీజేపీ, ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని నాశనం చేయాలనుకుంటున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు.



2

ప్రధాని అబద్ధాలు చెప్పడం మానుకోకపోతే

## మేం నిజాలు చెబుతూనే ఉంటాం"

ముంబయిలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రెస్‌మీట్

మహారాష్ట్ర బీజేపీ నేతలు తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారన్న సీఎం

ప్రధాని కూడా తెలంగాణలో కాంగ్రెస్ గ్యారంటీల అమలుపై అబద్ధాలు చెబుతున్నారని ఫైర్

2



మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రధాని మోదీ అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం కోసం రేవంత్‌రెడ్డి ముంబయి చేరుకున్నారు. అక్కడి పీసీసీ ఆఫీస్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

## 14 నుంచి ప్రజా విజయోత్సవాలు

పది నెలల్లో ఊహకు అందని అభివృద్ధి

కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



4

## యాదాద్రికి పూర్వ నిబంధనలు

యాదాద్రిని యాదగిరిగుట్టగా పిలవాలన్న రేవంత్ సర్కార్

మరిన్ని మార్పుల చేర్పులు చేసేందుకు సన్నాహాలు

మళ్లీ అందుబాటులోకి గిరిప్రదక్షిణ సంప్రదాయాం

విష్ణు పుష్కరిణిలో సంకల్ప స్నానానికి అనుమతులు



నల్గొండ, నవంబర్ 9, అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక క్షేత్రంగా? అద్భుతమైన ఆలయంగా రూపుదిద్దుకున్న మహిమాన్విత స్వయంభు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహఆస్వామి దేవస్థానానికి తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. ఇక నుంచి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని యాదాద్రి బదులుగా అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగా వ్యవహారికంలోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది.. తెలంగాణ తిరుపతిగా పేరుందిన యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి టీటీడీ తరహాలో ప్రత్యేక ఆలయ మండలిని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్ చెప్పారు. టెంపుల్ బోర్డు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులు ఆదేశించారు. టీటీడీ స్థాయిలో బోర్డుకు ప్రాధాన్యత ఉండేలా పూర్తి అధ్యయనంతో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ అధికారులకు సూచించారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలని సీఎం

మిగతా 2లో

## పోలీసుల దాష్టీకం

దళిత బంధ్ కోసం ఆందోళన

అడ్డుకున్న పోలీసులు

సొమ్మసిల్లి పడిపోయిన ఎమ్మెల్యే

నా హత్యకు రేవంత్ కుట్ర: కౌశిక్‌రెడ్డి

ముక్కు మూసి బూటుకాళ్లతో తన్నిండ్రు

దాడిలో గాయపడ్డ బాధితుల ఆవేదన



దళితుల కోసం ధర్నాకు దిగిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై పోలీసులు దాడికి దిగారు. లాఠీలు పట్టుకోకుండా చర్మం వడిపెడుతూ, పక్కటెముకలపై పిడిగుద్దులు గుద్దారు. దీంతో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి సొమ్మసిల్లి పడిపోయారు.

2

## యాద్రాద్రికి పూర్వ వైభవం

రేవంత్ అధికారులను ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్ లో ఉన్న భూసేకరణను పూర్తి చేయాలని రేవంత్ అధికారులకు సూచించారు. ఆలయ అభివృద్ధికి కావాల్సిన ప్రపోజల్సు వారం రోజుల్లో పంపించాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఇక నుంచి యాదాద్రి బదులుగా అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగా వ్యవహారికంలోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. యాదగిరిగుట్ట పై భక్తులను నిదుర చేసేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను కోరారు.అంతేకాదు యాదగిరి గుట్ట పాలనా వ్యవహారాలను చూసుకునేందుకు ప్రత్యేక పాలకమండలి ఏర్పాటు చేయాలని సీఎం నిర్ణయించారు. టిటిడి తరహాలో యాదగిరిగుట్ట దేవస్థానానికి పాలకమండలి ఏర్పాటు చేయడంతో పాటు యాదాద్రిని ఇక నుంచి యాదగిరిగుట్టగా అన్ని రికార్డుల్లో నమోదు చేయాలని సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి సూచించినట్టు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇక, ఆలయం అభివృద్ధితో పాటు భక్తుల సౌకర్యార్థం పలు నిర్ణయాలు తీసుకున్నారు సీఎం. పాత ఆచార, సంప్రదాయాలను మళ్లీ అమలు చేయాలని సూచించారు. ఇప్పటికే యాదాద్రిని యాదగిరిగుట్టగా పిలవాలన్న రేవంత్ సర్కార్? ఆలయంలో మరిన్ని మార్పుల చేర్పులు చేసేందుకు రెడీగా ఉన్నట్లు తెలుస్తోంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే భక్తులకు డ్రెస్ కోడ్‌ను తప్పనిసరి చేసింది. ఆలయ ఈవోతో పాటు సిబ్బంది కూడా డ్రెస్ కోడ్‌ను పాటిస్తున్నారు. స్వామి సన్నిధిలో భక్తులు బస చేసే విధంగా డార్మెంటరీ హాల్‌ను ఏర్పాటు చేశారు. అలాగే కొబ్బరి కాయలు కొట్టడం, కొండపైకి ఆటోలు వెళ్లడం వంటి పలు నిర్ణయాలు తీసుకొని అమలు చేస్తున్నారు. అంతేకాదు స్వామివారి క్షేత్రాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు? ఇటీవలే ప్లాస్టిక్ వాడకాన్ని కూడా నిషేధించారు. అలాగే ఏళ్లుగా వస్తున్న గిరిప్రదక్షిణ సంప్రదాయాన్ని మళ్లీ అందుబాటులోకి తెచ్చారు. ఇక తాజాగా ఆలయ సన్నిధిలోని విష్ణు పుష్కరిణిలో సంకల్ప స్నానానికి అనుమతించారు. మొత్తానికి ప్రభుత్వాలు మారడంతో? యాదగిరిగుట్టపై ఆచారాలు, సాంప్రదాయాలు, భక్తుల సౌకర్యాల కల్పనలోనూ మార్పులొస్తున్నాయి. ఇక కొండపై పాత ఆచార సాంప్రదాయాలను పునరుద్ధరించడం పట్ల భక్తులు సంతోషంగా వ్యక్తం చేస్తున్నారు.

## ప్రధాని అబద్ధాలు చెప్పడం మానుకోకపోతే మేం నిజాలు చెబుతూనే ఉంటాం”



మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రధాని మోదీ అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం కోసం రేవంత్‌రెడ్డి ముంబయి చేరుకున్నారు. అక్కడి పీసీసీ ఆఫీస్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. “తెలంగాణ సర్కార్ అమలు కానీ హామీలు ఇచ్చిందని మోదీ అన్నారు. తెలంగాణలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల రుణాలు మాఫీ చేశాం. 22 లక్షల మంది రైతులకు 17,829 కోట్ల రూపాయలు రుణమాఫీ చేశాం. ఇందుకు సంబంధించి వివరాలు కావాలంటే ఇవ్వడానికి మేం సిద్ధంగా ఉన్నాం.” అని సీఎం వెల్లడించారు.తెలంగాణలో 10 నెలల్లోనే 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామన్న రేవంత్‌రెడ్డి, మహారాష్ట్ర బీజేపీ నేతలు తెలంగాణ సర్కార్?పై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రధాని కాంగ్రెస్ గ్యారంటీల అమలుపై అబద్ధాలు చెబుతున్నారని, ఆయన అబద్ధాలు చెప్పడం మానుకోకపోతే మేం నిజాలు చెబుతూనే ఉంటామని వ్యాఖ్యానించారు. మహారాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారంటీల అమలుపై నిజాలు చెప్పేందుకు వచ్చానన్న ఆయన, ఇక్కడ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని మరిచాయని పేర్కొన్నారు.

# దేశంలో బీజేపీ ఉన్నంత వరకు మతపరమైన రిజర్వేషన్లు ఉండవు

జార్ఖండ్: దేశంలో భారతీయ జనతా పార్టీ ఉనికిలో ఉన్నంత కాలం మతపరమైన రిజర్వేషన్లు ఉండవని బీజేపీ అగ్రనేత, కేంద్ర మంత్రి అమిత్ షా తెలిపారు. ఓబీసీలు, దళితులు, గిరిజనుల రిజర్వేషన్ పరిమితిని తగ్గించి ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ భావిస్తోందని ఆరోపించారు. భారత రాజ్యాంగంలో ఎక్కడా మతం ఆధారంగా రిజర్వేషన్లు కల్పించే నిబంధనలు లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్‌ను ఓబీసీ వ్యతిరేక పార్టీగా అభివర్ణించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఝార్ఖండ్‌లోని పాలములో నిర్వహించిన ర్యాలీలో కాంగ్రెస్‌పై అమిత్ షా తీవ్ర విమర్శలు గుప్పించారు.

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నకిలీ రాజ్యాంగ ప్రతిని చూపిస్తూ దాన్ని అపహాస్యం చేశారని అమిత్ షా దుయ్యబట్టారు. మోదీ నాయకత్వంలోని బీజేపీ సర్కార్ మత ఆధారిత రిజర్వేషన్లను ఎప్పటికీ అనుమతించదని పేర్కొన్నారు. “రాహుల్ గాంధీ ఓ ఎన్నికల ర్యాలీలో రెండు రోజుల క్రితం రాజ్యాంగం కాపీని చూపించారు. అది నకిలీది. అందులో ఎలాంటి కంటెంట్ లేదు. కాపీ కవర్‌పై మాత్రమే భారత రాజ్యాంగం అని రాసి ఉంది. రాహుల్ రాజ్యాంగాన్ని అపహాస్యం చేశారు. నకిలీ రాజ్యాంగ ప్రతి చూపి రాహుల్ బీఆర్ అంబేద్కర్, రాజ్యాంగ పరిషత్‌ను అవమానించారు. మోదీ సర్కార్ రాజ్యాంగాన్ని గౌరవిస్తూ ఏటా నవంబర్ 26వ తేదీని రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటోంది. జమ్ముకశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే. గాంధీల నాలుగో తరం వచ్చి అడిగినా ఆర్టికల్ 370ని పునరుద్ధరించే అవకాశం లేదు” అని అమిత్ షా వ్యాఖ్యానించారు.

## ‘దేశంలో సిద్ధాంతాల మధ్య యుద్ధం’

జంషెడ్‌పుర్: దేశంలో సిద్ధాంతాల మధ్య యుద్ధం జరుగుతోంది. ఒకవైపు ఇండియా కూటమి, మరోవైపు బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఉన్నాయి. బీజేపీ, ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని నాశనం చేయాలనుకుంటున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. కానీ కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు రాజ్యాంగాన్ని రక్షిస్తూనే ఉంటాయని తెలిపారు. ప్రేమ, ఐక్యతతో పాటు రాజ్యాంగాన్ని పరిరక్షించే ఇండియా కూటమి, ప్రజలను విభజించేవారితో యుద్ధం చేస్తోందని అన్నారు. ఝార్ఖండ్ జంషెడ్‌పుర్‌లో జరిగిన ఎన్నికల బహిరంగ సభలో బీజేపీపై రాహుల్ తీవ్ర విమర్శలు గుప్పించారు.“జేఎంఎం నేతృత్వంలోని కూటమిని మళ్లీ ఆశీర్వదించండి. రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు నిరంతరం కృషి చేస్తాయి. ఇండియా కూటమి ప్రేమ, ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తుంది. బీజేపీ, ఆర్ఎస్ఎస్ దేశంలో హింస, కోపం, దురహంకారం, ద్వేషాన్ని పెంచుతాయి. ఝార్ఖండ్ ఎన్నికల్లో గెలిచిన వెంటనే, ఇండియా బ్లాక్ ప్రతినెలా మహిళల బ్యాంకు ఖాతాలోకి రూ.2,500 బదిలీ చేస్తుంది. బీజేపీ సర్కార్ ప్రస్తుతం బిలియనీర్లకు ఇస్తున్న డబ్బును, ఇకపై మహిళల ఖాతాల్లోకి జమ చేయాలని ఇండియా కూటమి నిర్ణయించింది. దేశానికి మహిళలే వెన్నుముక. కానీ ద్రవ్యోల్బణం కారణంగా వారే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు” అని రాహుల్ గాంధీ అన్నారు.కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లలో ఉన్న 50 శాతం పరిమితిని ఎత్తివేసేలా చర్యలు తీసుకుంటామని రాహుల్ గాంధీ తెలిపారు. అలాగే ఝార్ఖండ్ లో ఇండియా కూటమి అధికారంలో వస్తే కులగణన జరిపిస్తామన్నారు. ఎస్టీ రిజర్వేషన్లను ప్రస్తుతమున్న 26 శాతం నుంచి 28 శాతానికి, ఎస్సీ రిజర్వేషన్లను 10 నుంచి 12 శాతానికి, ఓబీసీ రిజర్వేషన్లను 24 నుంచి 27 శాతానికి పెంచుతామని పేర్కొన్నారు.“

## వడ్డీ జలగలు ?

సమాయానికి చెల్లించకపోయినా అప్పు తీసుకున్న వారికే కాదు.. వారి కుటుంబ సభ్యులకు కూడా చుక్కలు చూపిస్తున్నారు.అప్పులు తీర్చకుండా ఇంట్లోని ఆడవాళ్ల బట్టలు విప్పదీసి నడిరోడ్డు మీద నిలబెడదామని పరుషంగా హెచ్చరిస్తున్నారు. కిడ్నాప్ చేసి చంపేస్తామని బెదిరిస్తున్నారు. ఇంట్లో ఎదిగిన ఆడపిల్లలంటే ఎత్తుకెళ్లి పోతామని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. అప్పులు తీసుకున్నాక వారికి సకాలంలో అప్పు తీర్చే అవకాశం లేకపోవడంతో ఏం చేయాలో అర్థం కాక నానా తంటాలు పడుతున్నారు. వడ్డీ వ్యాపారుల వేధింపులకు తట్టుకోలేక, అప్పులు తీర్చే మార్గం లేక అవస్థలు పడుతున్నారు. వడ్డీ వ్యాపారుల వేధింపుల నుండి బయట పడే మార్గం లేక బలవన్మరణాలకు పాల్పడుతున్నారుమరి కొందరు వైట్ కాలర్ ప్రొఫెషన్ గా పన్నులు కడుతూ వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారు వారి బ్లాక్ మనీని కొందరు వ్యక్తలు ద్వారా వడ్డీ వ్యాపారంలో పెడుతున్నారు. వారి ద్వారా అవసరం ఉన్న వ్యాపారులు, సాధారణ వ్యక్తులకు అధిక వడ్డీలకు రుణాలిస్తున్నారు. అప్పుగా తీసుకున్న డబ్బులను వ్యాపారంలో పెట్టి సక్సెస్ అయితే అప్పు చేసిన డబ్బులతో బాగా సంపాదించి చేసిన అప్పులు తీర్చే స్తున్నారు. కానీ, విధి ఎదురు తిరిగి వ్యాపారాల్లో నష్టపోతే అప్పులు తీర్చే మార్గం లేక, వడ్డీ వ్యాపారుల వేధింపులు తట్టుకోలేక, సమాజంలో తమకున్న పరువు బజారుపాలవుతుందనే ఆవేదనతో అర్ధంతరంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారుపట్టణాలు, గ్రామాలనే తేడా లేకుండా వడ్డీ వ్యాపారులు రెచ్చి పోతున్నారు. ఫైనాన్స్ వ్యాపారులు నూటికి రూ. 5 నుంచి రూ. 15 ల వరకు వడ్డీతో అప్పులు ఇస్తున్నారు. మరి కొందరు బాధితుల అవసరాన్ని ఆసరాగా తీసుకుని రూ. 20 ల వరకు వడ్డీ ఒప్పందంతో అప్పులిస్తున్నారు. అవసరానికి మరో మాట మాట్లాడకుండా అప్పులు తీసుకుంటున్నారు. ఇబ్బందుల్లో పడుతున్నారు. సాధారణంగా గ్రామాల్లో నూటికి రూ. 2 ల చొప్పున వడ్డీకి అప్పులిచ్చే వారు. కానీ, ఎప్పుడైతే రిజిష్టర్ ఫైనాన్స్ లు వడ్డీ వ్యాపారం లోకి వచ్చాయో అప్పటి నుంచి వడ్డీ వ్యాపారులకు ఇది ఓ వరంగా మారింది. ఈ మధ్యకాలంలో మనుషుల ఆలోచనల్లో వచ్చిన మార్పు కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లో సైతం వడ్డీకి డబ్బులు బాకీ ఇచ్చేందుకు చాలామంది వెనకాడుతున్నారు. అవసరానికి అప్పులు చేసి సమయానికి అప్పు తీర్చే మార్గం లేక ఎగ్గొట్టే వారూ లేకపోలేదు.వడ్డీ వ్యాపారుల బాధితుల్లో హైదరాబాద్ కు చెందిన టాలీవుడ్ కు చెందిన ఒక నిర్మాత కూడా ఉన్నారు. వ్యాపారుల వేధింపులు భరించలేక ఆ నిర్మాత ఓ న్యూస్ ఛానల్ సీఈఓ తో కలిసి నిజామాబాద్ కు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కానీ, పోలీసులు ఈ విషయంలో బాధిత నిర్మాతకు న్యాయం చేయకపోగా, మధ్యే మార్గం తో వారితోనే ఒప్పందం చేసుకుని గడువు తీసుకుని అప్పు చెల్లించాల్సిందిగా సూచించారు. వడ్డీ వ్యాపారులను పోలీసులు సైతం ఏమీ చేయలేరనే వాస్తవం తెలిసి సదరు నిర్మాత ఆస్తులమ్మి అప్పులు తీర్చాడు.

ముగ్గురు ఆత్మహత్య...వడ్డీ వ్యాపారుల వేధింపుల కారణంగానే జక్రాన్ పల్లి మండలం అర్గుల్ కుంట రాజేష్ అలియాస్ ఇటుక బట్టి రాజేష్ (42) అనే యువరైతు అప్పులోళ్ళ వేధింపులు తట్టుకోలేక చెట్టుకురేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు ముందు ఆయన తీసుకున్న సెల్ఫీ వీడియో వ్యవస్థలోని లోపాలను కళ్లకు కట్టింది.కామారెడ్డిలో కూడా ఓ కుటుంబం వడ్డీ వ్యాపారుల వేధింపులకు బలైంది. తాజాగా ఓ కుటుంబం బాసర గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. అదృష్టవశాత్తు ఆ కుటుంబంలోని ఓ మహిళను స్థానికులు రక్షించినా, మిగతా సభ్యులు నీళ్లలో గల్లంతై మృతి చెందారు. చేసిన అప్పు తీర్చకపోతే ఆడవాళ్ల ఒంటి మీద బట్టలిప్పేస్తామని వడ్డీ వ్యాపారులు హెచ్చరించి, భయపెట్టడంతో ఆత్మాభిమానం దెబ్బ తిన్న ఆ కుటుంబం బతకడం చావడమే మేలనుకుంది. అందుకే ఆత్మహత్యే శరణ్యమని భావించి గోదావరి లో దూకేసింది. నిజామాబాద్ కు చెందిన ఓ పెట్రోల్ బంక్ వ్యాపారి కూడా కుటుంబంతో సహా విజయవాడలోని ఓ లాడ్జిలో ఆత్మహత్య చేసుకున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో దారుణాలున్నాయి. వీరంతా వడ్డీ వ్యాపారుల వేధింపులకు బలైన వారే.

## పోలీసుల దాష్టీకం

**కరీంనగర్, నవంబర్ 9** దళితుల కోసం ధర్నాకు దిగిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై పోలీసులు దాడికి దిగారు. లాఠీలు పట్టుకోకుండా చర్మం వడిపెడుతూ, పక్కటెముకలపై పిడిగుద్దులు గుద్దారు. దీంతో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి సొమ్మసిల్లి పడిపోయారు. దళితులే ముందుండి పోలీసు వాహనంలో హుజూరాబాద్ ఏరియా దవాఖానకు తరలించి ప్రాథమిక చికిత్స చేయించారు. అనంతరం కరీంనగర్ అపోలో రీచ్‌కు తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. రెండో విడత దళితబంధు కోసం రోడ్డెక్కిన దళితులపైనా, వారికి మద్దతుగా నిలిచిన ఎమ్మెల్యేపైనా పోలీసులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దొరికిన వారిని దొరికినట్టు తాడుతో లాగుతూ కింద పడేస్తూ కాళ్లతో తన్నడం, చేతులు పట్టి కింద పడేలా విసిరేయడం వంటి చర్యలకు పాల్పడ్డారు. ఈ సంద్భంగా ఒక మహిళ సహా నలుగురు గాయపడ్డారు. దాదాపు రెండు గంటలపాటు హుజూరాబాద్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. పోలీసులతో తనను హత్య చేయించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కుట్ర చేస్తున్నారని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తీవ్రంగా విరుచుకుపడ్డారు. పోలీసుల దాడిలో గాయపడిన దళితులను మాజీ మంత్రి గంగుల కమలాకర్ పరామర్శించారు.రెండో విడుత దళితబంధు కోసం హుజూరాబాద్ నియోజకవర్గంలోని దళితులు పది నెలలుగా ప్రభుత్వ పెద్దల వద్దకు వెళ్లి అనేక విజ్ఞప్తులు చేశారు. ప్రభుత్వంలో కదలిక లేకపోవడంతో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సహాయాన్ని కోరారు. దళితులకు అండగా ఉంటానని చెప్పిన కౌశిక్‌రెడ్డి.. దళితబంధు రెండో విడుత దరఖాస్తులు స్వీకరించి ప్రభుత్వానికి విన్నవిస్తానని చెప్పారు. దరఖాస్తులు ఇచ్చేందుకు శనివారం మూడు వేలకుపైగా దళితులు హుజూరాబాద్‌లోని ఎమ్మెల్యే ఇంటికి వచ్చారు. ఈ సందర్భంగా కొందరు దళితుల విజ్ఞప్తి మేరకు స్థానిక చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసేందుకు ఎమ్మెల్యే బయలుదేరగా పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయినా, అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసిన ఎమ్మెల్యే దళితులతో కలిసి అక్కడే ధర్నాకు దిగారు. పోలీసులు అడ్డుకుని ఎమ్మెల్యేను అక్కడి నుంచి తరలించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా దళితులు తీవ్రంగా ప్రతిఘటించారు. పోలీసులు, దళితుల మధ్య తీవ్రస్థాయిలో తోపులాట జరిగింది.

## లండన్ తర్వాత ముంబైలోనే ట్రాఫిక్

**ముంబై, నవంబర్ 9,** కాలం మారుతున్న కొద్దీ పట్టణాలు, నగరాల జనాభా పెరిగిపోతుంది. విద్య, ఉద్యోగం, వ్యాపారంతో పాటు ఇతర అవసరాకలు ఎక్కువ శాతం మంది గ్రామాల నుంచి పట్టణాలకు వస్తుంటారు. కొందరు ఇక్కడే నివాసం ఏర్పరుచుకోవడంతో ఇక్కడి జనాభా పెరిగిపోతుంది. ఈ నేపథ్యంలో రోడ్డు పై ప్రయాణించాలంటే ట్రాపిక్ కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ముఖ్యంగా గ్రేటర్ నగరాల్లో ఉదయం, సాయంత్రం కార్యాలయాకు వెళ్లాలంటే నరకంగా మారుతుంది. రోజురోజుకు వాహనాల సంఖ్య పెరగడంతో రోడ్లన్నీ ఖాళీ లేకుండా కనిపిస్తాయి. ఈ నేప్యంలో టామ్ టామ్ అనే సంస్థ ట్రాఫిక్ ఎక్కుగా ఉన్న నగరాలు ఏవో గుర్తించింది. ఈ సంస్థ చెప్పిన ప్రకారం ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న నగరాలు ఏవో తెలుసుకుందాం..ప్రపంచ వ్యాప్తంగా పట్టణాలు, నగరాలు అభివృద్ధి దిశలో పయనించినప్పుడు ట్రాఫిక్ కూడా పెరుగుతంది. వివిధ అవసరాల నిమిత్తం ప్రజలు సిటీలోకి వస్తుంటారు. కొందరు ఇక్కడే నివాసం ఉండడంతో జనాభా పెరిగిపోయి ట్రాఫిక్ పెరిగిపోతుంది. అయితే కొన్ని ప్రాంతాల్లో ఈ పరిస్థితిని గమనించి టామ్ టామ్ అత్యంత ట్రాఫిక్ రద్దీగా ఉండే నగరాలు ఏవో తెలిపింది. ఈ సంస్థ ప్రకారం ప్రపంచంలోనే అత్యంత ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న నగరంగా లండన్ గా గుర్తించారు. ఇక్కడ అత్యంత ఎక్కువ సమయంల ట్రాఫిక్ లోనే గడపాల్సి వస్తుంది. ఇక్కడ 10 కిలోమీటర్లు ప్రయాణించాలంటే 37 నిమిషాల 10 సెకండ్స్ సమయం పడుతుంది. అయితే భారత్ లో ఏ నగరాల్లో ఎంత ట్రాఫిక్ ఉందంటే?భారతదేశంలో అత్యంత ట్రాఫిక్ ఎక్కువగా ఉండే నగరాల్లో ముంబయ్ ఒకటి. భారతదేశ ఆర్థిక నగరంగా పిలవబడే ముంబయ్ కు రాకపోకలు సాగించేవారి సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. దీంతో ఇక్కడ ట్రాఫిక్ ఏర్పడుతుంది. ముంబయ్ లో 10 కిలోమీటర్లు ప్రయాణించాలంటే 21 మినిట్స్ 20 సెకెండ్స్ సమయం పడుతుంది. దీంతో అత్యంత ట్రాఫిక్ రద్దీగా ఉండే నగరాల్లో లండన్ 4వ స్థానంలో నిలిచింది.దేశంలో ముంబయ్ తరువాత అత్యంత ఎక్కువగా ట్రాఫిక్ ఉండే నగరం న్యూ ఢిల్లీగా పేరు తెచ్చుకుంది. దేశ రాజధాని అయిన న్యూఢిల్లీలలో కార్యాలయాలకు సంబంధించిన పనులు ఎక్కువగా ఉంటాయి. అందువల్ల ఉదయం ట్రాఫిక్ తీవ్రంగా ఉంటుంది. ఈ క్రమంలో న్యూఢిల్లీలో 10 కిలోమీటర్లు ప్రయాణం చేయాలంటే 21 నిమిషాల 40 సెకండ్స్ పడుతుంది. దీంతో ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న నగరాల్లో న్యూఢిల్లీ మూడో స్థానంలో నిలిచింది.ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న నగరాల్లో మహారాష్ట్రంలోని పూణె ఉంది. పారిశ్రామిక నగరంగా గుర్తింపు ఉన్న ఇక్కడ రోజురోజుకు జనాభా పెరిగిపోతుంది. ఈ క్రమంలో ట్రాఫిక్ కూడా విపరీతంగా మారుతంది. దీంతో పూణె నగరంలో ప్రయాణం చేయడం కష్టతంగా మారుతుంది. ఇక్కడ 10 కిలోమీటర్లు ప్రయాణం చేయాలంటే 27 నిమిషాల 50 సెకండ్స్ సమయం పడుతుంది.ఇక అత్యంత ఎక్కువగా ట్రాఫిక్ ఉన్న నగరంగా బెంగుళూరు నిలిచింది. ఇది దేశంలో నెంబర్ వన్ స్థానంలో.. ప్రపంచంలో 4వ స్థానంలో నిలిచించి. కార్పొరేట్ నగరంగా పేరున్న బెంగుళూరులో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఈ క్రమంలో ఇక్కడ 10 కిలోమీటర్లు ప్రయాణం చేయాలంటే 28 నిమిషాల 10 సెకండ్స్ సమయం పడుతుంది

## కొనసాగుతున్న కుటుంబ సర్వే

**హైదరాబాద్, నవంబర్ 9,** రేవంత్ సర్కార్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే కొనసాగతుంది. ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి పూర్తి కుటుంబ సభ్యుల వివరాలను సేకరిస్తారు. ఇప్పటికే మూడు రోజుల పాటు స్టిక్కరింగ్ ప్రాసెస్ పూర్తి చేశారు. సర్వేకు సంబంధించిన వివరాను సైతం ప్రాణాళిక శాఖ వెల్లడించింది. ఇందులో భాగంగా కుల, సామాజిక, విద్య, ఉపాధి తదితర వివరాలను అడిగి నమోదు చేసుకుంటారు. నిజానికి నవంబర్ 6 నుండి సర్వే ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ మొదట స్టిక్కరింగ్ చేశారు.అధికారికంగా నేటి నుండే సర్వే ప్రారంభం కానుంది. సమగ్ర కుటుంబ సర్వే కోసం ఇతర ప్రాంతాల్లో నివాసం ఉండేవారంతా స్వగ్రామాలకు వెళ్లాలా వద్దా అనే డైలమాలో ఉన్నారు. దీంతో వారు ఉన్నచోటునే వివరాలను వెళ్లడించాలని ప్రణాళికశాఖ స్పష్టం చేసింది. ఆధార్ కార్డులో ఉన్న వివరాల ఆధారంగానే సర్వే జరుగుతుందని తెలిపింది. అంతేకాకుండా ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికి వస్తారని వారు అడిగిన వివరాలు చెబితే సరిపోతుందని చెప్పింది.అయితే కొన్ని ముఖ్యమైన పత్రాలు మాత్రం దగ్గర పెట్టుకోవాలని సర్వే ప్రణాళిక శాక ఇప్పటికే ప్రకటించింది.

# పెళ్లిళ్లు... ఆలస్యమే ప్రధాన సమస్య

**సంపాదకీయం**

నిరుద్యోగం.. పడిపోతున్న రూపాయి.. ధరల పెరుగుదల.. ప్రమాదకరంగా ఆర్థిక పరిస్థితి.. అసలు ఇవేవీ సమస్యలు కావు. యువకులకు సరైన సమయంలో పెళ్లి కాకపోవడమే ఇప్పుడు అసలైన సమస్య. పెళ్లి కాని ప్రసాద్ లు పెరిగిపోతున్నారు.. ఇది ఇండియాలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఉంది. ఇందుకు తగ్గట్టుగానే ప్రతి దేశంలో జనాభా తగ్గుదల కనిపిస్తుంది. ముఖ్యంగా జపాన్ లో అయితే పెళ్లి, పిల్లలు, సంసారం అనే వాటికి దూరం అయ్యారు విలాసవంతమైన జీవితాన్ని కోరుకుంటున్నారు. పెద్ద ఫ్లాటూ కారూ అంటూ ఆదాయానికి మించి ఖర్చు చేసి చివరికి పరిస్థితి చేయి దాటిపోయాక ఒత్తిడికి లోనవుతుంటారు. ఆ ప్రభావమంతా భాగస్వామి మీద పడుతుంది. గొడవలు మొదలవుతాయి. చివరికి– నీవల్లే అంటే కాదు నీవల్లే అని ఆరోపించుకుంటూ సమస్యను తెగేదాకా లాగుతున్నారు.ఇద్దరూ ఉద్యోగం చేస్తుంటే ఇంటికి రాగానే అతడు టీవీ దగ్గర కూర్చుంటాడు. వచ్చీ రావడంతోనే మళ్లీ వంటింట్లోకి వెళ్లి పనిచేయడానికి ఆమె చికాకుపడుతుంది. మాటామాటా పెరుగుతుంది. మనసు విరిగిపోతుంది. బంధం పట్ల అసంతృప్తి పేరుకుపోతుంది.చాలాసార్లు తల్లిదండ్రుల జోక్యమూ పెద్ద సమస్యగా మారుతోంది.ఇద్దరికీ ఉద్యోగం ముఖ్యం. కెరీర్‌లో పైకెదగాలని ఆశపడుతూ ఆ క్రమంలో అనుబంధానికి ప్రాధాన్యమివ్వడం లేదు. చిన్న చిన్న అభిప్రాయభేదాలొచ్చినప్పుడు కూర్చుని మనసు విప్పి మాట్లాడుకునే పరిస్థితి ఉండటం లేదు.ఇప్పటి యువతరం అలవాట్లూ కొంతవరకు కుటుంబజీవనాన్ని ఇబ్బందిపెడుతున్నాయి. ఆలస్యంగా పడుకోవడం, ఆలస్యంగా లేవడం, పబ్బులూ క్లబ్బులూ, సిగరెట్టూ మద్యంలాంటివీ... గొడవలకు దారితీసి చినికి చినికి గాలివానని చేస్తున్నాయి.సంబంధాలు చూసుకునేటప్పుడు చదువూ హోదా అందచందాలు లాంటివి చూస్తున్నారు కానీ కంపాటిబిలిటీ గురించి ఆలోచించడం లేదు. యువత కూడా భాగస్వామిని ఎంచుకునేటప్పుడు ఆశయాలకు ప్రాధాన్యమివ్వాలో అభిరుచులకు ప్రాధాన్యమివ్వాలో తెలుసుకోలేకపోతున్నారు.లైంగిక సమస్యలూ ఈమధ్య విడాకులకు కారణమవుతున్నాయి. సమస్యని దాచి పెళ్లి చేసుకోవడంవల్ల తర్వాత అది విడాకులకు దారితీస్తోంది. ముఖ్యంగా జపాన్ దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లోని అబ్బాయిలను పెళ్లి చేసుకునేందుకు కొత్త స్కీం తీసుకొచ్చింది అక్కడి ప్రభుత్వం.ఈ స్కీం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. జపాన్ దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లోని అబ్బాయిలను.. అమ్మాయిలు పెళ్లి చేసుకుంటే మన భారత కరెన్సీలో మూడున్నర లక్షల రూపాయలు ఇవ్వనున్నారు. జపాన్ దేశం కరెన్సీలో 6 లక్షల యెన్ లు.. ఈ డబ్బులు అమ్మాయిల బ్యాంక్ అకౌంట్ లో వేస్తారు. ఈ స్కీం తీసుకురావటానికి కారణం లేకపోలేదు. జపాన్ లో గ్రామీణ ప్రాంతాల్లో జనాభా సంఖ్య భారీ స్థాయిలో తగ్గిపోతుంది. అందరూ పట్టణాలు, నగరాలకు వలస వెళుతున్నారు. దీన్ని అరికట్టి.. గ్రామీణ ప్రాంతాల్లో జనాభా సంఖ్య పెంచటమే ఈ పథకం ఉద్దేశం. జపాన్ దేశంలోని ఏ ప్రాంతం అమ్మాయి అయినా సరే.. గ్రామీణ ప్రాంతంలోని అబ్బాయిని మ్యారేజ్ చేసుకుని.. అక్కడే నివాసం ఉండాలి. అక్కడే పిల్లలను కనాలి అన్నమాట.దేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య" ఇవీ మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో శరద్ పవర్ పార్టీకి చెందిన అభ్యర్థి రాజే సాహెబ్ దేశ్ ముఖ్ చేసిన వ్యాఖ్యలు.సహజంగా ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ప్రజలకు వరాలు ఇస్తుంటాయి. అరచేతిలో స్వర్గాన్ని చూపిస్తుంటాయి. సంక్షేమ మంత్రాన్ని పటిస్తుంటాయి. ఉచితాల తాయిలాలను వేస్తుంటాయి. కానీ, ఇదంతా రొటీన్ అయిపోయింది. ఇలాంటి సమయంలో మన దేశం ఎదుర్కొంటున్న అసలైన సమస్యను శరద్ పవర్ పార్టీకి చెందిన అభ్యర్థి రాజే సాహెబ్ దేశ్ ముఖ్ తెరపైకి తెచ్చారు. ఎన్నికల ప్రచారంలో ప్రత్యర్థి పార్టీల మీద విమర్శలు చేయకుండా.. అసలైన సమస్యను ప్రస్తావించారు. "వయసు వచ్చిన యువకులకు పెళ్లి చేస్తానని.. జీవన ఉపాధిని కూడా కల్పిస్తానని" ఆయన ఎన్నికల ప్రచారంలో చెప్పడం దేశవ్యాప్తంగా చర్చకు కారణమవుతోంది. నిజానికి దేశంలో నిరుద్యోగం ఎక్కువగా ఉంది. ఆర్థిక అంతరం పెరిగిపోయింది. ఇంకా చెప్పాలంటే అనేక సమస్యలు ఉన్నాయి. కానీ వాటన్నింటికీ మించి ఈడు వచ్చిన యువకులకు పెళ్లిళ్లు కాకపోవడం అనేది అతిపెద్ద సమస్యగా మారింది. కేవలం దక్షిణాది రాష్ట్రాలలోనే ఈ సమస్య లేదు. ఉత్తరాది, ఈశాన్య రాష్ట్రాల్లో కూడా ఈ సమస్య ఉంది. కేవలం ఆదివాసి, ఆదిమ జాతులలోనే ఈ సమస్య లేదు..ఇటీవల ఓ సంస్థ నిర్వహించిన సర్వే ప్రకారం గత 10 ఏళ్లలో పెళ్లికాని యువకుల సంఖ్య దేశంలో పెరుగుతున్నట్టు తెలుస్తోంది. ఒకప్పటిలాగా అమ్మాయిలు పెద్దల మాట విని.. వారు సూచించిన అబ్బాయిని చేసుకునే పరిస్థితి లేదని తెలుస్తోంది. "ఉద్యోగం, కెరియర్, ఆర్థిక స్థిరత్వం, దురలవాట్లు లేనివారిని అమ్మాయిలు కోరుకుంటున్నారు. అన్ని విషయాలలోనూ ఒక స్పష్టతతో వ్యవహరిస్తున్నారు. ఒకవేళ కట్టుకున్నవాడు పెత్తనం చేసినట్టు కనిపిస్తే.. మొహమాటం లేకుండా దాంపత్యానికి వీడ్కోలు పలుకుతున్నారు. అందువల్లే చాలామందికి పెళ్లిళ్లు కావడం లేదు. ఫలితంగా చాలామంది యువకులు ఒంటికాయ శొంఠి కొమ్ము జీవితానికి అలవాటు పడుతున్నారని" ఆ సంస్థ తన సర్వేలో ప్రకటించింది. భ్రూణ హత్యలు పెరిగిపోవడం.. ఆడపిల్లలను ఎక్కువగా కనకపోవడం.. చాలా రాష్ట్రాలలో లింగ సమానత్వం లేకపోవడం కూడా ఈ సమస్యకు ప్రధాన కారణమని తెలుస్తోంది. ఈ పథకంపై ప్రతిపక్షాలకు విమర్శలకు దిగాయి. మహిళల స్వేచ్ఛకు. సమానత్వానికి ఇది భంగం అంటూ నిరసనలకు దిగారు. ఇక అమ్మాయిలు అయితే రచ్చ రచ్చ చేశారు. మేం అంత తక్కువగా కనిపిస్తున్నామా.. మాకు స్వేచ్ఛ లేదా.. మాకు సొంత ఆలోచన లేదా.. మమ్మల్ని బానిసలుగా చూస్తున్నారా ఆందోళనలకు దిగారు. ప్రభుత్వం ఏదో అనుకుంటో.. అది మరోలా మారిపోయింది. మేం ఎవర్ని పెళ్లి చేసుకోవాలో కూడా ప్రభుత్వమే డిసైడ్ చేస్తుందా అంటూ జపాన్ అమ్మాయి గరం గరం అయ్యారు. దీంతో ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దు చేసింది.

ఇదేదో జపాన్ దేశానికే పరిమితం అయిన సమస్యగా చూడాల్సిన అవసరం లేదు.. ఇది భారతదేశంలోనూ ఉన్నదే. రైతు అంటే పిల్లను ఇచ్చే వారు రోజురోజుకు తగ్గిపోతున్నారు. చిన్న ఉద్యోగం అయినా అది టౌన్ లో ఉండాలి.. అబ్బాయి అక్కడే ఉండాలి అనే ఆలోచన బలంగా ఉంది అమ్మాయిల్లో.. ఇది ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లోని రైతు బిడ్డలు ఎదుర్కొంటున్న సమస్య.మొత్తంగా చూస్తే శరద్ పవర్ పార్టీకి చెందిన అభ్యర్థి రాజే సాహెబ్ దేశ్ ముఖ్ రేకెత్తించిన విషయం మామూలుది కాదు. అదేదో ఎన్నికల ప్రచారానికి సంబంధించిన స్టంట్ కూడా కాదు. ఈడొచ్చిన యువకులకు పెళ్లిళ్లు సరిగా కాకపోతే అది అంతిమంగా జనాభా పెరుగుదలపై పడుతుంది. జనాభా పెరుగుదల తిరోగమనం దిశగా సాగితే ఆ ప్రభావం దేశ భద్రతపై, ఆర్థిక పరిస్థితి పై పడుతుంది.

# కురుమూర్తి ఉత్సవాలకు రూ.110 కోట్లు

**మహబూబ్ నగర్, నవంబర్ 9,** పేదల తిరుపతిగా పేరుగాంచిన కురుమూర్తి దేవాలయ అభివృద్ధిపై రేవంత్ రెడ్డి సర్కార్ దృష్టి సారించింది. మహబూబ్‌నగర్ జిల్లాలోని చిన్నచింతకుంట మండలంలోని కురుమూర్తిలో కొలువైన వేంకటేశ్వరుడు.. కురుమూర్తి రాయుడిగా పూజలందుకుంటున్నారు. అయితే.. ఏడుకొండల మధ్యలో ఉన్న కాంచనగుహలో కొలువుదీరిన కురుమూర్తి ఆలయానికి చేరుకునేందుకు సరైన రోడ్డు లేకపోవటంతో.. భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో.. కురుమూర్తి ఆలయానికి ఘాట్ రోడ్డు నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు..రూ. 110 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేసింది.ఆలయానికి ఘాటు రోడ్డు నిర్మాణ ఆవశ్యకతపై సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తీసుకెళ్లారు. తెలంగాణలో అత్యంత వైభవంగా జరిగే జాతరలలో కురుమూర్తి జాతర కూడా ఒకటి. ప్రస్తుతం కురుమూర్తి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న వేళ.. దేవాలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు పడుతుండటం గమనించిన ప్రభుత్వం.. ఘాట్ రోడ్డు నిర్మాణ ఆవశ్యకతను గుర్తించింది. ఈ మేరకు.. ప్రభుత్వం ఈ నిధులను మంజూరు చేసింది.34 లక్షల రూపాయల వ్యయంతో శాశ్వత తాగునీటి సౌకర్యాలను కల్పించడంతో పాటు ప్రస్తుతం రూ.11 0 కోట్లతో



ఘాటు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయటంపై.. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయ సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతుండడంతో భక్తులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.దీపావళి సందర్భంగా.. అక్టోబర్ 31న కురుమూర్తి బ్రహ్మోత్సవాలు మొదలుకాగా.. నెల రోజుల పాటు ఈ ఉత్సవాలు కొనసాగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు కేవలం మహబూబ్‌నగర్ జిల్లా నుంచే కాకుండా తెలంగాణ నలుమూలల నుంచి, పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు రానున్నారు. సుమారు 4 లక్షల మంది భక్తులు ఈ బ్రహ్మోత్సవాలల్లో పాల్గొననున్నట్టు అంచనా వేశారు.

మెదక్ టుడే
తెలుగు దినపత్రిక
ఆదివారం 10-11-2024

# కాంగ్రెస్ రాష్ట్రాలు పార్టీ 'షాహి పరివార్'కు ఎటిఎం

### ఎంవిఎ అవినీతికి ప్రతీక

### ఎన్నికల్లో విజయానికి ఆ పార్టీ భారీగా

### అవినీతికి పాల్పడుతుంది

### మహారాష్ట్రను కాంగ్రెస్ ఎటిఎంను కానివ్వం

### అకోలాలో ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ



**అకోలా నవంబర్ 9** ఏ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినా ఆ రాష్ట్రం పార్టీ 'షాహీ పరివార్'కు ఎటిఎంగా మారుతుంటుందని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఆరోపించారు. ఈ నెల 20 నాటి మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి అకోలాలో ఒక ప్రచారం ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఎటిఎం కానివ్వబోమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ అంత ఎక్కువగా అవినీతికి పాల్పడుతున్నప్పుడు అధికారంలో ఉంటే ఆ పార్టీ ఎంత అవినీతిమయంగా ఉంటుందో ఎవరైనా ఊహించుకోవచ్చునని ప్రధాని అన్నారు. 'కాంగ్రెస్ ఎక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేసినా ఆ రాష్ట్రం పార్టీ షాహి పరివార్‌కు ఎటిఎంగా మారిపోతుంది. మహారాష్ట్ర ఎన్నికల కోసం (కాంగ్రెస్ పాలిత) కర్నాటకలోని మద్యం వ్యాపారుల నుంచి రూ. 700 కోట్లు బలవంతంగా వసూలు చేశారు.తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ కూడా ఆ షాహీ పరివార్ ఎటిఎంలుగా మారాయి' అని మోడీ ఆరోపించారు. (మహారాష్ట్రలోని అధికార కూటమి) మహాయుతి మహిళల భద్రత, ఉద్యోగావకాశాలు, లడ్కీ బహిన్ యోజన విస్తరణపై దృష్టి కేంద్రీకరిస్తుండగా, కాంగ్రెస్, శివసేన (యుబిటి), శరద్ పవార్‌కు చెందిన ఎన్‌సిపి (ఎస్‌పి)తో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) 'అవినీతి పత్రం'తో వచ్చిందని ఆయన పేర్కొన్నారు. 'ఎంవిఎ అంటే అవినీతి, టోకెన్ డబ్బు, బదలీ నియామక వ్యాపారం అనేదని మొత్తం దేశానికి తెలుసు' అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్‌ను ప్రధాని మరింతగా తూర్పారపడుతూ, పార్టీ షాహీ పరివార్ ఎన్నడైనా బాబాసాహెబ్ అంబేద్కర్ 'పంచ్‌తీర్థ్'ను సందర్శించారా అని తాను సవాల్ చేస్తున్నానని చెప్పారు.మధ్య ప్రదేశ్‌లోని మ్హౌలోని అంబేద్కర్ జన్మస్థలం, యుకెలో ఆయన చదువుకున్నప్పుడు లండన్‌లో ఆయన బస చేసిన ప్రదేశం, నాగ్‌పూర్‌లో ఆయన బౌద్ధమతం స్వీకరించిన దీక్ష భూమి, ఢిల్లీలోని ఆయన 'మహాపరినిర్వాణ్ స్థల్', ముంబయిలోని 'చైత్య భూమి'ని ఉద్దేశించి మోడీ 'పంచ్‌తీర్థ్' పదం ప్రస్తావించారు. 'బాబాసాహెబ్ దళితుడు కనుక, రాజ్యాంగం రూపకల్పన ఘనత ఆయనకు దక్కినందున ఆయనను వారు ద్వేషిస్తారు. బాబాసాహెబ్ నాకు, బిజెపి, నా ప్రభుత్వానికి ఒక స్ఫూర్తిదాత. ఆయన వారసత్వ సంపదకు సంబంధించిన ప్రదేశాలను మా ప్రభుత్వం అభివృద్ధి చేసింది. మా యుపిఐకి భీమ్ యుపిఐ అని నామకరణం చేశాను' అని మోడీ తెలియజేశారు. కులాలు, మతాలను పరస్పరం వైరి వర్గాలుగా మార్చడం, దళితులు, వెనుకబడిన వర్గాలు సమైక్యం కాకుండా నిరోధించడం కాంగ్రెస్ గేమ్ ప్లాన్ అని, అయితే, 'ఏక్ హై తో సేఫ్ హై' (మనం ఐక్యమైతే భద్రంతా ఉంటాం) అనే మంత్రాన్ని అనుసరించి హర్యానా ప్రజలు ఆ కుట్రను భగ్నం చేశారని మోడీ అన్నారు.దేశం దుర్బలంగా ఉంటేనే తాను పటిష్ఠం కాగలనని కాంగ్రెస్‌కు తెలుసు అని ఆయన పేర్కొన్నారు. గడచిన రెండు విడతలలో తన ప్రభుత్వం నాలుగు కోట్ల మందిపేద ప్రజలకు ఇళ్లు సమకూర్చగలిగిందని, మరి మూడు కోట్ల ఇళ్లు నిర్మించనున్నదని మోడీ తెలిపారు, తన మూడవ విడతలో మహారాష్ట్రలోని వాధవాన్ రేవుతో సహా అనేక లక్షల కోట్ల రూపాయల ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతోందని, అది పూర్తి అయితే దేశంలోనే అతి పెద్దది అవుతుందని ప్రధాని మోడీ చెప్పారు.

### ఈ నెల 14 నుండి డిసెంబర్ 9 వ తేదీ వరకు

# రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా విజయోత్సవాలు

### గత పది నెలల్లో ఊహకందని

### అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్, నవంబర్ 9 :**రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తి అవుతున్నందున ఈ నెల 14 వ తేదీ నుండి డిసెంబర్ 9 వ తేదీ వరకు 26 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా విజయోత్సవాలను నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు వెల్లడించారు. ఈ ఉత్సవాల నిర్వహణపై ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన నేడు సచివాలయంలో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కె. కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర సాహిత్య అకాడమీ అధ్యక్షురాలు అలేఖ్య పుంజాల, ప్రజాకవి జయరాజ్, వివిధ శాఖల కార్యదర్శులు హాజరయ్యారు.ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ఈ సంవత్సర కాలంలో దేశంలోని మరే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టలేని ఎన్నో విప్లవాత్మక, ఊహకు అందని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమాలను షో కేస్ చేస్తూ, ప్రభుత్వ విజన్ ను తెలియచేసేవిధంగా ఈ కార్యక్రమాలను రూపొందిస్తున్నామని వివరించారు. ఈ 26 రోజుల కార్యక్రమాల్లో ప్రభుత్వ గ్యారెంటీ పథకాలైన మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500 లేక్ గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్య శ్రీ, ఇందిరా మహిళా శక్తి తదితర పథకాలతోపాటు, ప్రభుత్వం అమలుచేస్తున్న అనేక అధివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై చైతన్య పరుస్తామని తెలిపారు. ఇప్పటికే 50 వేల ఉద్యోగాలను ఇవ్వడం జరిగిందని, దాదాపు రూ. 18 వేల కోట్ల రూపాయల వ్యవసాయ రుణాల మాఫీ చేయడంతోపాటు మహిళా సంఘాలకు 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను అందచేశామని గుర్తు చేశారు. మూతపడిన కమలాపూర్ రేయన్స్ పరిశ్రమను 4వేల కోట్లతో పునరుద్ధరించబోతున్నాము అని తెలిపారు.

పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మ దినం రోజున ప్రారంభమయ్యే ఈ ప్రజా విజయోత్సవాల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామని, చివరి రోజైన డిసెంబర్ 9 న హైదరాబాద్ నగరంలో వేలాది మంది కళాకారులతో ప్రదర్శనలు, లేజర్ షోలు, క్రాకర్స్ ప్రదర్శన తదితర కార్యక్రమాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ మధ్యకాలంలో తెలంగాణా పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించిన గ్రూప్ 4 పరీక్షలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందచేయడం జరుగుతుందని, వివిధ శాఖలకు సంబందించిన పాలసీ విధానాలను ప్రకటిస్తామని వివరించారు. పలు కంపెనీలతో పరిశ్రమల ఏర్పాటుకు ఒప్పందాలు కుదుర్చడం, స్పోర్ట్ యూనివర్సిటీకి ఫౌండేషన్,16 నర్సింగ్ కళాశాలలు, 28 పారా మెడికల కళాశాలల ప్రారంభోత్సవం, ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన, తదితర కార్యక్రమాలను ఏర్పాటు చేశామని భట్టి విక్రమార్క వెల్లడించారు. కొత్తగా ఏర్పాటు చేసిన రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ప్రారంభం ఉంటుందని అన్నారు అదేవిధంగా, పోలీస్ శాఖ ద్వారా డ్రగ్స్ వ్యతిరేక కార్యక్రమాలు, డాగ్ షోలు, పోలీస్ బ్యాండ్ ప్రదర్శనలను కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లను చేయాలని సంబంధిత శాఖల కార్యదర్శులను ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ముఖ్య కార్యదర్శులు రవీ గుప్త, క్రిస్టినా జోంగ్తు, ఎం. శ్రీధర్, కార్యదర్శి దాసరి హరిచందన, లోకేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్రరాజ్యాల సరసన భారత్ ఉండాలి

**న్యూఢిల్లీ, నవంబర్ 9,** భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం ఇతర దేశాల కంటే వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రపంచ అగ్రరాజ్యాల జాబితాలో చేర్చడానికి భారతదేశం పూర్తిగా అర్హుడని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. రష్యాలోని సోచి నగరంలో వాల్‌డై డిస్కషన్ క్లబ్' సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అలాగే రష్యా అన్ని రంగాల్లో భారత్‌తో సంబంధాలను పటిష్టం చేసుకుంటోందని, ఇరు దేశాల మధ్య సంబంధాలపై ఒకరికొకరు లోతైన బంధం ఉందని పుతిన్ అన్నారు. 1.5 బిలియన్ల జనాభాతో, ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ భారత్. ప్రాచీన సంస్కృతి, భవిష్యత్తు అభివృద్ధికి అపారమైన సామర్థ్యం ఉన్న భారతదేశాన్ని నిస్సందేహంగా అగ్రరాజ్యాల జాబితాలో చేర్చాలని పుతిన్ అభిప్రాయపడ్డారు.భారత్‌ను గొప్ప దేశంగా అభివర్ణించిన పుతిన్.. రష్యా అన్ని రంగాల్లో భారత్‌తో సహకారాన్ని పెంచుకుంటుందని, దీంతో ఇరు దేశాల మధ్య విశ్వాస వాతావరణం నెలకొంటోందని అన్నారు. భారతదేశ జనాభాకు సంబంధించి, భారతదేశం 1.5 బిలియన్ల జనాభాతో మరియు ప్రతి సంవత్సరం 1 కోటి జనాభాతో ప్రపంచంలోనే అతిపెద్ద దేశంగా ఉందని ఆయన అన్నారు. భారతదేశ ఆర్థిక పురోగతిపై, ఈ రంగంలో భారతదేశం ప్రపంచానికి ముందుందని అన్నారు.భారత్, రష్యాల మధ్య సంబంధాలపై స్పందించిన పుతిన్.. మన సంబంధాలు ఏ దిశలో, ఏ వేగంతో పెరుగుతాయనేది పూర్తిగా వాస్తవికతపై ఆధారపడి ఉంటుందని చెప్పారు. తమ సహకారం ప్రతి సంవత్సరం అనేక రెట్లు పెరుగుతోంది. ఇరుదేశాల మధ్య రక్షణ సహకారాన్ని పుతిన్ ప్రస్తావిస్తూ.. దీన్ని బట్టి రెండు దేశాల మధ్య సంబంధాలు ఎంత దృఢంగా ఉన్నాయో అంచనా వేయవచ్చని అన్నారు.భారత సైన్యంలో అనేక రకాల రష్యా ఆయుధాలు వాడుతున్నారని, దీన్ని బట్టి ఇరు దేశాల సంబంధాలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చునని పుతిన్ అన్నారు. రష్యా భారత్‌కు ఆయుధాలను విక్రయించడమే కాకుండా సాంకేతిక సహకారాన్ని కూడా అందిస్తుంది. దీని వల్ల భారత్ సైనిక సామర్థ్యం పెరుగుతుందని ఆయన అన్నారు. బ్రహ్మోస్ క్రూయిజ్ క్షిపణిని ఉదాహరణగా చెబుతూ.. భారత్, రష్యాలు సంయుక్తంగా దీన్ని రూపొందించాయని చెప్పారు. బ్రహ్మోస్ క్షిపణిని వాయు, సముద్రం, భూమి అనే మూడు రకాల వాతావరణాల్లో వినియోగించేలా రూపొందించామని చెప్పారు. భారత్‌తో కలిసి ఈ ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయని పుతిన్ చెప్పారు.రెండు దేశాల ఉమ్మడి ప్రాజెక్టుల వల్ల మరే ఇతర దేశానికి ఎలాంటి ఇబ్బంది కలగకూడదని రష్యా అధ్యక్షుడు అన్నారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి ప్రాజెక్టులపై ఇరు దేశాలు పనిచేస్తాయని, ఇది తమ మధ్య విశ్వాసం మరియు సహకారాన్ని మరింత పెంపొందిస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పుతిన్ భారత్–చైనా సంబంధాలపై కూడా మాట్లాడుతూ రెండు దేశాల మధ్య కొన్ని ఇబ్బందులు ఉన్నాయని, అయితే సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు.

## మళ్లీ జలవివాదం

**నల్గొండ, నవంబర్ 9,** తెలుగు రాష్ట్రాల మధ్య మరోసారి జలవివాదం రేగింది. నాగార్జున సాగర్ రైట్ కెనాల్ వాటర్ రీడింగ్ కోసం తెలంగాణ సిబ్బంది డ్యాం వద్దకు వెళ్లగా.. అక్కడి ఆంధ్రప్రదేశ్ సిబ్బంది వారిని అడ్డుకున్నారు. 'తెలంగాణ వారికి మీకు ఇక్కడేం పని?' అంటూ వారిని అక్కడి నుంచి పంపించేందుకు ప్రయత్నించారు. దీంతో మరోసారి రెండు రాష్ట్రాల మధ్య రచ్చకు అజ్యం పోసింది..మరోసారి ఇరు రాష్ట్రాల మధ్య జల వివాదం మొదలైంది. ప్రతిరోజు తెలంగాణ డ్యాం సిబ్బంది రైట్ కెనాల్ వాటర్ రీడింగ్ ను నోట్ చేసుకుంటారు. యధావిధిగా శనివారం(నవంబర్ 9) రైట్ కెనాల్ వాటర్ రీడింగ్ కోసం వెళ్లిన తెలంగాణ సిబ్బందిని ఆంధ్ర సిబ్బంది ఆదుకోవడంతో మరోసారి ఈ వివాదం కలకలం రేపింది. నాగార్జునసాగర్ డ్యాంపై నీటి మంటలు ఇంకా చల్లారడం లేదు. కొంత కాలంగా తరచు వివాదాలకు కేరాఫ్ గా నాగార్జునసాగర్ డ్యాం మారుతోంది. గత ఏడాది నవంబర్ 28న సాగర్ డ్యాం పై ఎరువు రాష్ట్రాలకు చెందిన పోలీస్ బలగాలు మొహరించడంతో ఉద్రిక్తత నెలకొంది. ఈ నేపథ్యంలో కేంద్ర జల సంఘం శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాల వద్ద భారీగా బలగాలను మొహరించింది. నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతను తెలంగాణ ప్రభుత్వానికి, శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణ ఏపీ ప్రభుత్వాన్ని కేంద్ర జల సంఘం అప్పగించింది. తాజాగా నాగార్జునసాగర్ లో ఈ వివాదం మరోసారి తలెత్తింది.

Printed, Published and Owned by CHILVERA SHIVAKUMAR and Printed JWAALA PRINTERS. H.NO.- 10-15/1/A, KAMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT- MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll. 9948265095.9494117870..
Editor: CHILVERA SHIVAKUMAR . **RNI NO,TELTEL/2023/88524** Gmail. medaktoday89@gmail.com Cell: 9948265095